Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 184 శనివారం 25-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

## ఫోన్ కాల్స్‌తో హడలిపోతున్న పట్టభద్రులు..!




**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న ఆ మూడు ఉమ్మడి జిల్లాల్లో ఫోన్ కాల్స్ అంటేనే ఓటర్లు హడలిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వినూత్న రీతిలో అభ్యర్థులు నేరుగా ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఫోన్ మోగిందంటే చాలు, భయపడే పరిస్థితి ఏర్పడింది.వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అన్ని పార్టీల్లోని రాష్ట్ర స్థాయి నేతలంతా ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థుల ప్రచార శైలితో పట్టభద్రులు హడలిపోతున్నారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని బిజెపి భావిస్తోంది.వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో 4.61 లక్షల మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. అభ్యర్థులు.. వీరి ఫోన్ నంబర్లను సేకరించి పట్టభద్రులకు కాల్స్ చేస్తున్నారు అభ్యర్థులు. ప్రచార గడువు చివరి దశకు చేరుకోవడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఓటర్లను చేరుకునేలా వివిధ పార్టీల అభ్యర్థులు ప్లాన్ చేస్తున్నారు. నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. అభ్యర్థులు రోజులో ఒకటి కాదు రెండు కాదు దాదాపు పది నుంచి 12 ఫోన్ కాల్స్ వస్తుండటంతో ఫోన్ మోగిందంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హలో.. నేను మీ పట్టభద్రుల ఉప ఎన్నిక అభ్యర్థిని.. అంటూ ఎన్నికల ప్రచారంతో ఫోన్స్ లో పట్టభద్రులను ఊదరగొడుతున్నారు. సాధారణ ప్రచారంలో భాగంగా అభ్యర్థులు పట్టభద్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బయట హంగామా ప్రచారాలు లేకున్నా సెల్‌ఫోన్లతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా కొందరు రికార్డింగ్ కాల్స్ చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది ఓటర్లను కలిసేందుకు అభ్యర్థులు ఈ తరహా ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి మూడు, నాలుగు రకాలుగా ప్రచార కాల్స్ చేస్తున్నారు. తమ పనుల్లో నిమగ్నమైన సమయాల్లో ఈ ఫోన్ కాల్స్ ఓటర్లను విసిగిస్తున్నాయి. కొన్ని కాల్స్ నిమిషం నిడివి ఉన్నవి కాగా, మారికొన్ని 30-40 సెకండ్ల నిడివి గల రికార్డెడ్ కాల్స్ చేస్తున్నారు.ఇక కొందరు అభ్యర్థులైతే నేరుగా కాన్ఫరెన్స్ కాల్స్ ఓటు వేయాలంటే అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ ఇతర పార్టీలను విమర్శిస్తూ 3-4 నిమిషాల రికార్డెడ్ కాల్స్ కూడా వస్తున్నాయి. అభ్యర్థులు నేరుగా తమ గొంతుతో రికార్డు చేసి ఫోన్లు చేస్తున్నారు. మరికొందరు రాష్ట్రస్థాయిలో, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మాజీ మంత్రులు, సెలబ్రెటీలతోనూ తమకు ఓటు వేయాలని చెప్పించుకునే వీడియోలు వాట్సప్‌లో చక్కర్లు కొడుతున్నాయి.మొత్తం మీద ఈ ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు..

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

- విచారణకు సమయం కావాలన్న సిబిఐ - 27న కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడి
- ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసిన ఈడీ - సోమవారం వాదనలు వింటామన్నఢిల్లీ హైకోర్టు





**ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈడీ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మరోవైపు సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జిషీటు దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈడీ కేసులో, కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్‌కు సంబంధించిన వివరాలు కవిత న్యాయవాదికి ఇవ్వాలని హైకోర్టు ఈడీని ఆదేశించింది. అనంతరం వాదనలను సోమవారానికి వాయిదా వేసింది.ఇదిలా ఉండగా ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్‌ఏ సెక్షన్-19 ప్రకారం కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై విచారణ సోమవారం నాడు జరగనుంది.

## ఉత్తరాదిలో సూర్య ప్రతాపం..

- వడదెబ్బకు ఏకంగా 8మంది మృతి
- పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో నాలుగు రోజుల పాటు వడ గాల్పులు
- దక్షిణాదిలో చల్ల బడుతున్న వాతావరణం
- తమిళనాడు, ఏపీ, తెలంగాణలో వర్షాలు
- హైదరాబాద్‌లో నేడు వానలు



**ఢిల్లీ:** ఉత్తరాదిలో సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. మధ్యలో వర్షాలతో ఎండల నుంచి ఉపశమనం దొరకగా రోహిణి కార్తె ప్రవేశిస్తున్న వేళ మళ్లీ ఎండలు మొదలయ్యాయి. రాజస్థాన్‌లోని బార్మర్‌లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాదిలో దేశంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదేనని ఐఎండీ చెప్పింది. రాజస్థాన్‌లోని బార్మర్లో గరిష్ట ఉష్ణోగ్రత 48.8టీ సెల్సియస్ గా నమోదైనట్లు తెలిపింది. ఈ ఎండల తీవ్రతకు దాదాపు 8మంది చనిపోయారని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం పూట రోడ్లపై వెళ్లే వాహనదారుల మాడు పగిలిపోతోంది. ఈ క్రమంలోనే.. రోడ్లపై ఎండలో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు ఉపశమనం కల్పించేందుకు అధికారులు జంక్షన్లలో గ్రీన్ మెష్‌లో షెడ్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పడినప్పుడు గ్రీన్ మెష్ వల్ల వచ్చే నీడ

### గాఢ నిద్రలో ఉండగా విరుచుకుపడిన కొండచరియలు.. పాపువా న్యూగినియాలో

## 100 మందికిపైగా మృతి

- తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఘటన
- నిద్రలోనే సమాధి అయిన గ్రామస్థులు - మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం



**పాపువా న్యూగినియా:** పాపువా న్యూగినియాలో కొండచరియలు విరిగిపడి 100 మందికిపైగా మృతి చెందారు. ఓ గ్రామంపై విరుచుకుపడిన కొండచరియలు ఇళ్లను సమూలంగా నేలమట్టం చేశాయి. రాజధాని పోర్ట్ మోరెస్బీకి 600 కిలోమీటర్ల దూరంలోని కావోకలం గ్రామంలో తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ విషాదం చోటుచేసుకుంది. గ్రామస్థులు గాఢ నిద్రలో ఉన్న సమయంలో కొండచరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారులు మాత్రం ఇప్పటి వరకు మృతుల సంఖ్యపై ప్రకటన చేయలేదు. అలాగే, సహాయక కార్యక్రమాలపైనా స్పష్టత లేదు. ప్రధాని జేమ్స్ మార్పే బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బంగాళాఖాతంలో 'రెమాల్' తుపాను... వాళ్లకు వర్షాలు, మనకు ఎండలు!

- మధ్య బంగాళా ఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం
- ఇది మరింత బలపడి తుపానుగా, ఆపై తీవ్ర తుపానుగా మారే అవకాశం
- ఒడిశా, బెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయన్న ఐఎండీ



**ఢిల్లీ:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తుపానుగా మారితే దీనిని 'రెమాల్' అని పిలవనున్నారు. కాగా, ఈ నెల 25వ తేదీ రాత్రికి తీవ్ర తుపానుగా బలపడి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఈ నెల 25, 26 తేదీల్లో ఉత్తర ఒడిశా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 26, 27 తేదీల్లో పశ్చిమ బెంగాల్ లోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ నెల 28 వరకు బెంగాల్ లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని

మిగతా 2లో

## సూపర్ స్టార్ రజనీకాంత్‌ను గోల్డెన్ వీసాతో గౌరవించిన యూఏఈ

- సూపర్ స్టార్ రజనీకాంత్ ను గోల్డెన్ వీసాతో గౌరవించిన యూఏఈ - ఆ దేశ సాంస్కృతిక, పర్యాటక శాఖ చైర్మన్ చేతుల మీదుగా అందుకున్న'తలైవా' -కార్యక్రమంలో పాల్గొన్న లులు గ్రూప్ సీఎండీ యూసుఫ్ అలీ - సోషల్ మీడియా ద్వారా వారికి కృతజ్ఞతలు తెలిపిన రజనీ.. ఫ్యాన్స్ ఫిదా

**అబుదాబీ:** సూపర్ స్టార్ రజనీకాంత్ కు అరుదైన గౌరవం లభించింది. యూఏఈ సాంస్కృతిక, పర్యాటక శాఖ (డీటీసీ) రజనీని గోల్డెన్ వీసాతో సత్కరించింది. అబుదాబీలో జరిగిన కార్యక్రమంలో డీటీసీ చైర్మన్ మహమ్మద్ ఖలీఫా అల్ ముబారక్ గోల్డెన్ వీసా కార్డును రజనీకి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మలయాళీ వ్యాపారవేత్త, లులు మాల్ సీఎండీ ఎంఏ యూసుఫ్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజనీ ప్రముఖ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా తన ఆనందాన్ని పంచుకున్నారు. 'అబుధాబీ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక గోల్డెన్ వీసా అందుకోవడాన్నిగౌరవంగా భావిస్తున్నా. ఇందుకుగాను అబుధాబీ ప్రభుత్వానికి, దాన్ని పొందడంలో సహకరించిన నా స్నేహితుడు, లులు గ్రూప్ సీఎండీ యూసుఫ్ అలీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని రజనీ పేర్కొన్నారు. ఈ వీడియో కాస్తా వెంటనే వైరల్ అయింది. 'తలైవా'కు

మిగతా 2లో



## నకిలీ వార్తలు ప్రచారం చేసే వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టకూడదు?: రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్న

- తన బంధువుకు రూ.10 వేల కోట్ల కొవిడ్ డ్రగ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారన్న కేటీఆర్
- సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లుగా కథలు అల్లారని మండిపాటు
- కేంద్ర హోంమంత్రి ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేశారని విమర్శ - ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను పోస్ట్ చేశారన్న మాజీ మంత్రి



**హైదరాబాద్:** నకిలీ వార్తలు ప్రచారం చేసే వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టకూడదు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా శుక్రవారం ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారంటూ నాలుగు అంశాలను పేర్కొన్నారు.తన బంధువుకు రూ.10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారని... ఆ తర్వాత సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లుగా కథలు అల్లారని మండిపడ్డారు. కేంద్ర హోంమంత్రి (అమిత్ షా) ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేశారని విమర్శించారు. అలాగే ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను పోస్ట్ చేశారన్నారు. ఇలాంటి నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు.టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఇంకా లోగోను అధికారికంగా విడుదల చేయలేదన్నారు.

# ఎన్నికల్లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి: రాహుల్ గాంధీ

వాహనదారులకు ఎండ వేడి నుంచి ఒకింత ఉపశమనం దొరుకుతోంది. మరోవైపు కొన్నిచోట్ల రోడ్లపై నీళ్లు చల్లుతున్నారు. %ఈ క్రమంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో నాలుగు రోజుల పాటు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్రలలో కూడా ఎండల తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో రానున్న ఐదురోజుల పాటు ఉష్ణోగ్రతలు 44డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణల్లో 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

ఉత్తరాది ఉక్కపోతతో అల్లాడుతుంటే ఇటు దక్షిణాదిన మాత్రం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కేరళ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. అటు అండమాన్ నికోబార్‌లోనూ వచ్చే వారం రోజుల పాటు ఎడతెగని వానలు కురుస్తుండొచ్చని స్పష్టం చేసింది. కేరళలో వాతావరణ విభాగ అధికారులు అప్రమత్తమయ్యారు. కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, పథనంతిట్ట జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. అక్కడి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కూడా రంగంలోకి దిగింది. వాతావరణం అనుకూలించని కారణంగా కేరళ కాలికట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ప్రభావం పడనుంది. విమానాల రాకపోకల్లో ఆలస్యం జరిగే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రేటర్‌కు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీచేశారు. కాగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36.4డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.1డిగ్రీలు, గాలిలో తేమ 58శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.మధ్యలో వర్షాలతో ఎండల నుంచి ఉపశమనం దొరకగా.. రోహిణి కార్తె ప్రవేశిస్తున్న వేళ మళ్లీ ఎండలు మొదలయ్యాయి.

రాజస్థాన్‌లోని బార్మర్‌లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాదిలో దేశంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదేనని ఐఎండీ చెప్పింది. రాజస్థాన్‌లోని బార్మర్లో గరిష్ట ఉష్ణోగ్రత 48.8లీ సెల్సియస్ గా నమోదైనట్లు తెలిపింది. ఈ ఎండల తీవ్రతకు దాదాపు 8మంది చనిపోయారని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం పూట రోడ్లపై వెళ్లే వాహనదారుల మాడు పగిలిపోతోంది.

ఈ క్రమంలోనే.. రోడ్లపై ఎండలో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు ఉపశమనం కల్పించేందుకు అధికారులు.. జంక్షన్లలో గ్రీన్ మెష్‌లో షెడ్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పడినప్పుడు గ్రీన్ మెష్ వల్ల వచ్చే నీడ.. వాహనదారులకు ఎండ వేడి నుంచి ఒకింత ఉపశమనం దొరుకుతోంది. మరోవైపు కొన్నిచోట్ల రోడ్లపై నీళ్లు చల్లుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో నాలుగు రోజుల పాటు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్రలలో కూడా ఎండల తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.రాజస్థాన్, గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో రానున్న ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణల్లో 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

## బంగాళాఖాతంలో 'రెమాల్' తుపాను...
# వాళ్లకు వర్షాలు, మనకు ఎండలు!

తెలిపింది. అదే సమయంలో, ఏపీపై ఈ తుపాను ప్రభావం ఏమాత్రం ఉండదని, రాష్ట్రంలో ఎండలు మండిపోతాయని ఐఎండీ స్పష్టం చేసింది. ఏపీలో వేడి గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది.బంగాళాఖాతంలో అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది రేపటికి తుఫాన్‌గా బలపడనుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ తుఫాన్‌కు రెమాల్ తుఫాన్‌గా నామకరణం చేసింది. శనివారం సాయంత్రానికి తీవ్ర తుఫాన్‌గా మారనున్న రెమాల్.. ఆదివారం బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది రేపటికి తుఫాన్‌గా బలపడనుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ తుఫాన్‌కు రెమాల్ తుఫాన్‌గా నామకరణం చేసింది. శనివారం సాయంత్రానికి తీవ్ర తుఫాన్‌గా మారనున్న రెమాల్.. ఆదివారం బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫాన్ నేపథ్యంలో ఈశాన్య రాష్ట్రాలకు భారీ వర్ష సూచన చేసింది. బెంగాల్, ఉత్తర ఒడిశా, మిజోరాం, త్రిపుర, మణిపూర్‌పై తుఫాన్ ఎఫెక్ట్ చూపించనుంది. తీరందాటే సమయంలో భారీ వర్షాలతోపాటు గంటకు 102 కి.మీ.వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది.మధ్య బంగాళా ఖాతంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని దీని ప్రభావంతో రెండు రోజులపాటు ఏపీలో సైతం భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి సునంద తెలిపారు. వాయుగుండం ఈశాన్య దిశగా కదులుతూ బలపడుతోందని.. 25 ఉదయం తుఫానుగా మారబోతోందని తెలిపారు. ఉత్తర దిశగా ప్రయాణిస్తు 26నాటికీ తీవ్ర తుఫానుగా మారి.. 26 అర్ధరాత్రి నాటికి బంగ్లాదేశ్ %-% వెస్ట్ బెంగాల్ మధ్య తీవ్ర తుఫాను తీరం దాటుతుందన్నారు. ఏపీ కోస్తా తీరానికి తుఫాను ప్రభావం ఉండదని స్పష్టంచేశారు. క్లౌడ్ బ్యాండ్స్ కారణంగా అక్కడక్కడ చెదురు మదురు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి సునంద తెలిపారు.ఇదిలాఉంటే.. తుఫాన్ ప్రభావంతో దక్షిణాదిలోని కేరళ, తమిళనాడు, కర్నాటక, పుదుచ్చేరీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలకు ముందు కురుస్తున్న వర్షాలతో దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయి. రేపటి వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ వివరించింది. మరోవైపు దక్షిణాదిలో వర్షాల కారణంగా నలుగురు మృతి చెందారు.. తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈరోడ్ జిల్లాలో పలు గ్రామాలు నీట మునిగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సేలంలో ఐదు ఇళ్లులు నేలకూలడంతో ఇద్దరు మృతి చెందారు. కన్యాకుమారి, తేంకాశీ జలపాతాల మూసివేశారు అధికారులు. ఎక్కడికక్కడ వాగులు, వంకలు పొంగుతున్నాయి. కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. తిరువనంతపురం, కొచ్చిన్, త్రిశ్శూర్, కోజికోడ్ సహా పలు ప్రధాన నగరాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎర్నాకుళం, త్రిశ్శూర్ జిల్లాలకు రెడ్ అలర్ట్ కూడా జారీ అయింది.

# నేను జైలు నుంచి పోటీ చేస్తే 70 స్థానాలకు 70 గెలుచుకుంటాం: అరవింద్ కేజ్రీవాల్

- అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య సునీతా కేజ్రీవాల్ పోటీ చేయదని స్పష్టీకరణ
- ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు... అన్నీ గమనిస్తున్నారని వ్యాఖ్య
- తనను ఢిల్లీలో ఓడించలేకే మద్యం పాలసీ కేసులో ఇరికించారని ఆరోపణ



వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో 70 సీట్లకు 70 గెలుచుకుంటుందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే తన భార్య పోటీ చేయదని స్పష్టం చేశారు. తాను జైలు నుంచే పోటీ చేస్తానన్నారు. అప్పుడు ఢిల్లీలో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మా ఎమ్మెల్యేలందరినీ జైల్లో పెట్టి ఢిల్లీలో ఓటింగ్‌కు వెళ్లాలన్నారు. ప్రజలు ఏమైనా అమాయకులా? వారు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు.ఢిల్లీలో తనను ఓడించలేనని తెలిసే ప్రధాని మోదీ ఢిల్లీ మద్యం కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ కేసులో ఇరికించి తాను ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాలని చూస్తున్నారన్నారు. తనకు అధికార యావ లేదని... కానీ తాను రాజీనామా చేస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. తనను ఎంతకాలం జైల్లో ఉంచుతారనే దానికి ప్రధాని మోదీ మాత్రమే సమాధానం చెప్పగలరని ఎద్దేవా చేశారు. తాను సీఎం పదవికి రాజీనామా చేస్తే కనుక ఆ తర్వాత మిగిలిన ప్రతిపక్ష ముఖ్యమంత్రులను టార్గెట్ చేస్తారన్నారు.






# 'హనీ ట్రాప్'తో రప్పించి.. చర్మం ఒలిచి.. శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి..! బంగ్లాదేశ్ ఎంపీ హత్య కేసులో కొత్త కోణం!

- పోలీసుల విచారణలో నేరం తీరును వివరించిన నిందితుడు
- మృతదేహాన్ని ఎవరూ గుర్తించరాదనే ముక్కలు చేసినట్లు వెల్లడి
- ప్లాస్టిక్ కవర్లలో పెట్టి కోల్ కతా నలువైపులా పడేశామన్న జిహాద్ హవ్లాదార్
- హత్యకు ముందు ఓ మహిళ, ఇద్దరు పురుషులతో కలసి ఎంపీ అపార్ట్‌మెంట్ లోకి వెళ్లినట్లు సీసీటీవీ దృశ్యాల్లో గుర్తింపు - మహిళతో హనీ ట్రాప్ (వలపు వల) చేసి ఆయన్ను రప్పించినట్లు పోలీసుల అనుమానం



**కోల్‌కతా:** కోల్ కతాలో ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీం అనార్ హత్య కేసులో ఒళ్లు గగుర్పొడిచే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో పశ్చిమ బెంగాల్ సీఐడీ పోలీసులు ఇప్పటివరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకడైన బంగ్లాదేశ్ అక్రమ వలసదారుడు జిహాద్ హవ్లాదార్ ను ముంబైలో పట్టుకున్నారు. తాను హత్య ఎలా చేసిందీ పోలీసుల విచారణలో అతను వివరించాడు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరుజ్జామన్ ఆదేశాలతో తనతోపాటు మరో నలుగురు బంగ్లా జాతీయులు ఈ హత్యలో పాల్గొన్నట్లు చెప్పాడు.

కోల్ కతాలోని న్యూ టౌన్ ప్రాంతంలో ఉన్న అపార్ట్ మెంట్ లో ఎంపీని తొలుత గొంతు నులిమి చంపామని పేర్కొన్నాడు. మృతదేహాన్ని ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు ముందు చర్మం ఒలిచి ఆ తర్వాత శరీర భాగాలు, ఎముకలను చిన్నచిన్న ముక్కలుగా చేసినట్లు చెప్పుకొచ్చాడు. అనంతరం శరీర ముక్కలను ప్లాస్టిక్ కవర్లలో పెట్టి కోల్ కతా నలువైపులా పడేసినట్లు నిందితుడు వివరించినట్లు సీఐడీ వర్గాలు తెలిపాయి.వైద్య చికిత్స కోసం మే 12న బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీం అనార్ కోల్ కతా వచ్చారు. ప్రస్తుతం పోలీసులు ఎంపీ శరీర భాగాల కోసం గాలిస్తున్నారు.మరోవైపు ఈ హత్య కేసులో హనీ ట్రాప్ (వలపు వల) కోణం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పథకం ప్రకారం మహిళ ద్వారా హనీ ట్రాప్ చేయించి హత్య చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అమెరికాలో ఉంటున్న ఓ మిత్రుడు అద్దెకు తీసుకున్న టౌన్‌హాల్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన ఎంపీ.. ఆ తర్వాత తిరిగిరాలేదని పోలీసులు సీసీటీవీ దృశ్యాలు పరిశీలించి గుర్తించారు. 'బంగ్లా ఎంపీని ఓ మహిళతో హనీట్రాప్ చేయించి ఆ అపార్ట్‌మెంట్‌లోకి రప్పించి ఉంటారని ప్రాథమికంగా భావిస్తున్నాం. మృతుడి స్నేహితుడికి ఆ మహిళ సన్నిహితురాలే. ఫ్లాట్ లోకి వెళ్లగానే ఎంపీని నిందితులు గొంతునులిమి హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నాం' అని పశ్చిమ బెంగాల్ సీఐడీ అధికారి ఒకరు వెల్లడించారు. ముక్కలుగా నరికిన శరీర భాగాల నుంచి దుర్వాసన రాకుండా నిందితులు వాటికి పసుపు రాసినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. బయట పడేసే ముందు కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో కూడా పెట్టినట్లు ఘటనాస్థలి నుంచి సేకరించిన నమూనాల ఆధారంగా గుర్తించారు. అయితే, ఈ హత్య ఎందుకు జరిగిందీ అన్నది ఇంకా వెల్లడి కాలేదు.బంగ్లాదేశ్‌కు చెందిన ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్‌ను అతి దారుణంగా హత్య చేసిన సంఘటన పశ్చిమ బెంగాల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%. ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ చికిత్స నిమిత్తం పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు వచ్చాడు. టౌన్‌హాల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లారు. మహిళతో హనీట్రాప్ చేయించి సదరు ఎంపిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ లో అన్వర్ గొంతు నులిమి చంపారు అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి దుర్వాసన రాకుండా పసుపు పూయడంతో పాటు ఫ్రీజులో భద్రపరిచారు. శరీర భాగాల అనవాళ్లు తెలియకుండా ఉండటానికి చర్మాన్ని వలిచారు. అనంతరం శరీర భాగాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో పెట్టి పలు ప్రదేశాలలో పడేశాడు.బంగ్లాదేశ్ ఎంపి అదృశ్యం కావడంతో విచారణలో భాగంగా బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తామే హత్య చేశామని ఒప్పుకున్నారు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరు జమాన్ సదరు ఎంపికి మంచి స్నేహితుడిగా ఉన్నాడు. అఖ్తరు జమాన్ చెప్పడంతో తాము సదరు ఎంపిని చంపేశామని పోలీస్ విచారణలో హవల్దార్ ఒప్పుకున్నారు. మే 12న కోల్‌కతాలోని మరో స్నేహితుడి ఇంట్లో మహమ్మద్ అన్వర్ బస చేశారు. పని ఉందని బయటకు వెళ్లిన ఎంపి తిరిగి రాకపోవడంతో ఆయన స్నేహితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా హవల్దార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా హత్య చేశానని ఒప్పుకున్నాడు. అమెరికాలో ఉండే అఖ్తరు జామన్ హత్య చేయమని చెప్పడంతో తాము మర్డర్ చేశామని హవాల్దార్ ఒప్పుకున్నాడు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం

**- సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ**



**తొలి అక్షరం/దంతాలపల్లి,మే24:** పట్టభద్రుల ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపొద్దామని మండల సోషల్ మీడియా అద్యక్షుడు చిల్ల రామకృష్ణ పట్టభద్రులకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరకు పట్టభద్రులైన విధ్యావంతులు ఆలోచన శక్తి గలవారు మనకు ఎవరి వలన న్యాయం జరుగుతుందనీ ఆలోచన చేయండి.విధ్యావంతుడు నిజాయితీ పరుడు ప్రశ్నించి ప్రభుత్వాని నిలదీశి మీకు న్యాయం చేయగల సత్తా ఉన్న వ్యక్తి రాకేష్ రెడ్డికి మీ పవిత్రమైన మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


## వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టౌర్న మెంట్

**- టేక్మాల్ దుర్గా గౌడ్,రాజు గౌడ్,చిన్నన్న జనార్దన్ స్మారక క్రికెట్ టౌర్నమెంట్**

**తొలి అక్షరం/పాపన్నపేట,మే24:** గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ దుర్గా గౌడ్,రాజు గౌడ్,చిన్నన్న జనార్దన్ స్మృత్యర్థం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు క్రికెట్ టౌర్న మెంట్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...దుర్గా గౌడ్,రాజు గౌడ్,జనార్దన్ ల జ్ఞాపకార్థం ఈ టౌర్న మెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.వారు తమ నుండి దూరమైనా వాళ్ళ జ్ఞాపకాలు దూరం కావని వాళ్ళ స్నేహం కలకాలం గుర్తుంటుందని అన్నారు.ఈ టౌర్నమెంట్ మూడు రోజుల పాటు కొనసాగుతున్నదని అన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగరం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి**




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే24:** ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని ఇందుకోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,పెద్దనాగరం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఉమ్మడి పెద్దనాగారం పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు.తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు, సప్పిడి వెంకట్ రెడ్డి,గాడుదల వెంకన్న, చలమల్ల నరేష్, అనిల్ కుమార్,రాజేందర్,వీరు నాయక్,దేవీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను నడి రోడ్డు మీద వదిలేసిన పల్లా

**- పట్టభద్రులని ఓటు హక్కు అడిగే నైతిక విలువ కోల్పోయిన బిఆర్ఎస్**

**- ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి**

**- పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే24:** ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి,ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు షేక్ నజీర్ పిలుపునిచ్చారు.

## ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే24:** అన్యాయాన్ని ప్రశ్నిస్తానని స్వంత యుట్యూబ్ ఛానల్ పేపర్ పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులని ప్రజాప్రతినిధులను బెదిరించి అక్రమాలకు పాల్పడిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం తిరుమలాయపాలెంలో విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు,నిరుద్యోగులకు మరియు సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూస్తూ మౌనం వహిస్తు అందరినీ మోసం చేసిన తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన ఎక్కడ పోరాడాడని ప్రశ్నించారు.
ప్రజా సమస్యలను వెలిగెత్తి సాటే పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే నాయకుడు ప్రజల మనిషి ప్రజా సేవకుడు ప్రశ్నించే గొంతుక వివాధరహితుడు ఉన్నత విద్యావంతులు రాకేష్ రెడ్డి కి నిరుద్యోగ యువత మద్దతు ప్రకటించి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి అవకాశవాద రాజకీయనాయకులకు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

## ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన మోటార్ సైకిల్ ఏడేళ్ల బాబు మృతి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే24:** తిరుమలాయపాలెం మండల కేంద్రమైన తిరుమలాయపాలెం కస్తూరిబాయ్ పాఠశాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడేళ్ల బాబు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్మాల గ్రామానికి చెందిన బోలగాని రితీష్ కుమార్ గౌడ్ ఏడు సంవత్సరాలు తన అమ్మమ్మ గ్రామం అయిన ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి వేసవి సెలవుల నిమిత్తం వచ్చాడు. శుక్రవారం తన మేనమామ కాసాని కరుణాకర్ పాలేరు సంతకు వెళ్లేటప్పుడు తన అల్లుడైన రితీష్ కుమార్ ను వెళ్లి తిరిగి వస్తుండగా తిరుమలాయపాలెం చింతపల్లి మార్గమధ్యలో ఎదురుగా ఆగి ఉన్న కారును ఢీకొట్టడంతో రితీష్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి తన మేనమామ మరొకరికి గాయాలు కాగా, తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.నితీష్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స జరుగుతుండగా తుది శ్వాస విడిచాడు.వారి మేనమామ మరో వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు.తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని విచారించారు. మృతిని బంధువులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి అర్థనాదాలు ప్రతి ఒక్కరినే కంటతడి పెట్టించాయి. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## సీతారాం ప్రాజెక్టు నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న పాలకులను నిలదీయాలి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే24:** తిరుమలాయపాలెం మండలానికి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న పాలకులను నిలదీయాలని తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి కొండ బాల కరుణాకర్ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కామేపల్లి,కారేపల్లి,గార్ల, ఏన్కూరు,డోర్నకల్,రఘునాదపాలెం, తిరుమలాయపాలెం మండల ప్రాంత ప్రజలను కల్లబొల్లి కబుర్లతో మీ దగ్గరకు స్థానిక సంస్థల ఓట్ల కొరకు వచ్చే నాయకులను నిలదీయలని మా సీతారామ ప్రాజెక్ట్ ఏమైందని పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం తీవ్ర కరువు ప్రాంతం అని సీతారామప్రాజెక్ట్ నీళ్లు తీవ్రకరవు ప్రాంతమైన తిరుమలాయపాలెం మండలానికి రాకుండా ఏవిదంగా అడ్డుపడుతున్నారో వివరించారు.
స్వాతంత్ర్యం వచ్చినదగ్గరి నుంచి
ఉమ్మడి జిల్లాకి వచ్చిన నిధుల మొత్తాన్ని ఈ ఉమ్మడి జిల్లా లో పెత్తనం చెలాయించిన సత్తుపల్లి ప్రాంత నాయకులు వారి ప్రాంతానికే కేటాయించుకున్నారు.తప్ప మన గిరిజన ప్రాంతాలైన ఏన్కూరు జూలూరుపాడు తదితర ఏ ఒక్క ప్రాజెక్ట్ ని తీసుకు రాలేదు,2002 వ సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సర్వే జరిపి 2003 వ సంవత్సరంలో బడ్జెట్ ద్వారా నిధులు పొంది రకరకాల మార్పు చేర్పులతో నలుగురు ముఖ్యమంత్రుల ద్వారా అశ్వాపురం దగ్గర గోదావరి నది మీద నిర్మాణం జరుగుతూ ప్రస్థుతం జూలూరుపాడు దెగ్గరకు వచ్చినటు వంటి కాల్వను ఏన్కూరు మీదగా కామేపల్లి కారేపల్లి మీదుగా గార్ల డోర్నకల్,తిరుమలాయపాలెం మండలం లోకి ప్రవేశించి అక్కడ నుండి పాలేరు చెరువులో అనుసందానం కావలసి వున్నది ఆ విదంగా చేసినట్లైతే ఏన్కూరు,కామేపల్లి,కారేపల్లి మండలాలో వున్న సాగు భూములు వున్న రైతులకు కూడ పంటలకు లాభం వుంటుంది.ఈ విధముగా మన ప్రాంతానికి రావలసిన కాల్వను గద్దల వలె తన్నుకు పోవాలని ప్రయత్నం చేస్తున్న వారి కుట్రలను వ్యతిరేకించండని వారు ప్రభుత్వం లో వున్నటువంటి మంత్రులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యడల తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష పోరాటానికి పిలుపు ఇస్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశం లో వారితో పాటు నాయకులు కర్ణాటి అశ్వనీకుమార్, దొడ్డా క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బిజెపి శ్రేణుల విస్తృత ప్రచారం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే23:** ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేంద్ర రెడ్డి గెలుపు లక్ష్యంగా మండల పరిధిలో ని బచ్చోడు హస్నాబాద్ ఆయా గ్రామాల్లో పట్టు బద్రుల ఓటర్లను బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెల్లపల్లి నరేందర్రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ బిఆర్ఎస్ ల పై నిరుద్యోగులు పట్టుబద్రులు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు.ప్రేమేందర్ రెడ్డి విజయం నల్లేరు మీద నడకే నని అన్నారు.ఇప్పటికే రెండు విడతలుగా ప్రచారం పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో పట్టు బద్రులు మేధావులు ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన కోరారు.బిజెపి కార్యకర్తలు పోలింగ్ విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.బిజెపి కేంద్రంలో పది ఏళ్ల పాటు చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు శ్రీనివాస్,కొవ్వూరి సందీప్ రెడ్డి,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దార మల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వానకాలం సాగుకు సన్నద్ధతపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే24:**ఎరైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని ఏడిఏ విజయ చంద్రర్ సూచించారు. మండలం లోని తిమ్మకపేట,దమ్మాయిగూడెం, గ్రామంలో శుక్రవారం రైతులకు వానకాలం సాగుకు సన్నద్ధతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఒకే భూమిలో ఒకే పంటను సంవత్సరాల తరబడి సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని సూచించారు.విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద కొనుగోలు చేసి రసీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి,ఏడిఏ విజయ చందర్ రైతులకు తెలిపారు.

**నాణ్యమైన విత్తనాలు వేసుకోవాలి:** రైతులు వానకాలంలో నాణ్యమైన విత్తనాలు వేసుకోవాలని ఏఈవో శంకర్ సూచించారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.రైతు పంటల సాగుకు ఏర్పాట్లు చేసుకోవాలి రైతులు పంటల సాగుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఏవో అన్నారు.మండలంలోని శుక్రవారం రైతులకు వానకాలం సన్నద్ధత,నకిలీ విత్తనాలపై అప్రమత్తత,వేసవి దుక్కులు,భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పీఎస్బీ వాడడం వలన నేల లోపల మొక్కకు లభ్యం కానీ స్థితిలో ఉన్న భాస్వరాన్ని లభ్యమయే విధంగా చేసి మొక్కల పెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయ్ చందర్,వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి,సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలి





చిత్తరంజన్,అదనపు ఎస్పీ రాములు,డిటిసి డిఎస్పీ నర్సింలు, మహబూబ్ నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### -మల్టీ జోన్-II ఐజీ జి. సుధీర్ బాబు,ఐపిఎస్

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే24:** మహబూబ్ నగర్ జిల్లా శిక్షణా కేంద్రం జడ్చర్ల నందు పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మల్టీ జోన్-%××% ఐజి జి. సుధీర్ బాబు ఈ సందర్భంగా ఐజి సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఉద్యోగం చేయడం వలన సమాజసేవలో పాల్గొన్నట్లే అని అన్నారు, మీరందరూ చాలా నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్ డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి మంచి జ్ఞానం పెంచుకొని సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని సూచించారు, ప్రస్తుతం ప్రజలను మోసం చేసే విధానాలు చాలా మారాయి, అందులో ముఖ్యమైనది సైబర్ నేరాలు సైబర్ నేరాల పట్ల మంచి శిక్షణ తీసుకొని ప్రజలలో సైబర్ నేరాల అవగాహన కల్పించాలని అన్నారు, ఎంత క్రమశిక్షణగా ఉంటే అంత మంచిదని అలాగే మంచి శిక్షణ పొందగలుగుతారని అన్నారు, మీరందరూ మంచి శిక్షణ పొంది, శిక్షణ కేంద్రానికి మరియు మీ జిల్లాకు మంచి పేరు తీసుకు రాగలరని అన్నారు. అనంతరం డిటీసి నందు మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



### -మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాన్

**తొలి అక్షరం/నర్సింహులపేట,మే24:**ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి ఖమ్మం- నల్గొండ - వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాన్ ఓటర్లను అభ్యర్థించారు. శు క్రవారంవిలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న అని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ నాయకత్వంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువకులు, నిరుద్యోగ యువత, ఉద్యోగస్తులు, ఉద్యమకారులు, ఎమ్మెల్సీ పట్టభద్రులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం - నల్గొండ - వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీస్ ముందు నిద్రపోతూ నిరసన



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే24:**మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ తన విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆఫీస్ లోనే నిద్రపోవడం బాధాకరమని సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రిషికేశ్వర్ రాజు,చిలుముల కొండలు అన్నారు.కమిషనర్ తన ఛాంబర్ లో నిద్రిస్తున్న ఫోటో శుక్రవారం దినపత్రికలో వచ్చిందని ఆయన బాధ్యతరాహిత్యాన్ని నిరసిస్తూ మున్సిపల్ ఆఫీస్ ముందు నిద్రపోతూ నిరసన తెలిపారు. ఇలా గవర్నమెంట్ ఆఫీసర్లు వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు సరిగా పనిచేయకుండా ఇలా హాయిగా నిద్రిస్తున్నడం మంచిది కాదని మిర్యాలగూడ ప్రజలు వాపోతున్నారు.

## విత్తనాలు కొనుగోలు లో రైతులకు అవగాహన కార్యక్రమం

### -జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు



**తొలిఅక్షరం/నర్సింహులపేట,మే24:** మండలంలోని నర్సింహులపేట,పడమటి గూడెం, గ్యామ తండా, పరిధిలో విత్తన కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

రైతు సోదరులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

1) లేబుల్ లేని విత్తనాలు కొనకూడదు.

2) లూజ్ విత్తనాలు కొనకూడదు.

లైసెన్స్ పొందినటువంటి డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.

3) విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లాట్ నెంబరు బ్యాచ్ నంబరు ఎక్స్పరిడేటు ఎమ్మార్పీ రేటు అన్ని చూసుకొని మాత్రమే కొనుగోలు చేయాలి.

4) విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి.

5) మనం కొనుగోలు చేసినటువంటి విత్తనాన్ని రసీదు మీద రాసిందా లేదా అనేది తప్పనిసరిగా చూసుకోవాలి.

6) విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత మొలక శాతంను చెక్ చేసుకోవాలి. సరిగ్గా రాని యెడల అధికారులను సంప్రదించవలెను.

7) ఏ పంట విత్తనమైన సరే పంట కోత అయిపోయే వరకు రసీదు ను జాగ్రత్తగా ఉంచుకోవలెను.

8)బయట తిరిగి అమ్మే వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయకూడదు రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్. వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్





**తొలి అక్షరం/పర్వతగిరి,మే24:**పలు ప్రజా సమస్యలపై నిర్విరామంగా పోరాడుతూ ప్రజా గొంతుకైనా తీన్మార్ మల్లన్నకు నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టవద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు దిలీప్ గౌడ్ పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ గారి ఆదేశాల మేరకు గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించి తీన్మార్ మల్లన్న కి మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేసింది కాంగ్రెస్ అని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన బిజెపిని చిత్తుగా ఓడించవలసిన అవసరం ఉందన్నారు. బిజెపి బి ఆర్ ఎస్ కు పట్టభద్రులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. కావున మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీర్మారు మల్లన్నకు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, పిట్టల రంజిత్, చీకటి రాజేష్, నూనె మనీ, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/పర్వతగిరి,మే24:**పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు తల్లి శు క్రవారం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ రావు,చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ గోపనపల్లి అనంతరం రావు పార్టీ అధ్యక్షులు నాగర్జున దేవేందర్ గోపనపల్లి దేవస్థానం చైర్మన్ రాధిక రాజు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ మైనార్టీ సెల్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ ఎస్కే మొహమ్మద్ అలీ మండల్ ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్ సీనియర్ నాయకులు బెల్లం కుమారస్వామి వీరస్వామి జొన్న నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ పేలి ఇల్లు దగ్ధం





**తొలి అక్షరం/పెద్దవంగర,మే24:**పెద్దవంగర మండల కేంద్రం లో చిన్నవంగర గ్రామం లో యాసరపు మల్లయ్య ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా మంట ఎగసిపడటంతో ఇంట్లో ఉన్న వృద్ధులు బయటకి అర్చుకుంటూ పరులెట్టారు.ఇంటి ప్రక్కన ఉన్నవారు వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడముతో వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేసారు.పూర్తిగా ఇల్లు మొత్తం దగ్ధం కావడం ఇంట్లో నిన్నటి రోజున వరి ధాన్యం అమ్మినటువంటి డబ్బులు 50వేయిల రూపాయలు భూమి పట్టా పాస్ పుస్తకాలు,టీవీ,2క్వింటాలు వేరు సెనగ బస్తాలు బట్టలు ఏమి కనబడకుండా పూర్తిగా దగ్ధం అయినాయి వారి కుటుంబాన్ని అన్నివిధములుగా ప్రభుత్వం ఆదుకోవాలని యాసరపు మల్లయ్య ఆవేదన వ్యక్తం తెలియజేశారు.

## దేవాలయ భూములను పరిరక్షించండి



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే24:**జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను పరిరక్షించాలని సామాజిక కార్యకర్త అనిల్ కుమార్ అన్నారు.జడ్చర్ల శ్రీ వెంకటేశ్వర దేవాలయ భూములను పరిరక్షించాలని, దేవాలయ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి, దేవాలయ భూములలో అక్రమ నిర్మాణాలు ఆపాలని జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డికి సామాజిక కార్యకర్త అనిల్ కుమార్, నాయకులు భాగి కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం దాతలు అందించిన భూములను అన్యాక్రాంతం కాకుండా దేవాలయ భూములను గుర్తించి వాటిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలు

### -ప్రజా సేవకే జీవితం అంకితం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే24:**జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జడ్చర్ల లోని ఎర్ర శేఖర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుంది, ప్రజాసేవకే జీవితం అంకితం అని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు,ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొళ్ల కృష్ణ, అనిల్,రమణ, బాలకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ




**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే24:**జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు ఎల్ఐసి ఆఫీస్ ప్రక్కన నూతనంగా ప్రారంభిస్తున్న శ్రీ కృష్ణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ముఖ్య అతిధులుగా మున్సిపాలిటీ ఛైర్మన్ దొరేపల్లి లక్ష్మీ, వైస్ ఛైర్పర్సన్ పాలాది సారిక హాజరై ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ,12వ వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు లత, కోట్ల ప్రశాంత్ రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల ముఠా అరెస్టు

### -320 కేజీ నకిలీ బిటి త్రీ పత్తి విత్తనాలు స్వాధీనం



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే24:**జడ్చర్ల మండల పరిధిలోని గోప్లాపురం గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ చేసిన నకిలీ బీటీ త్రీ పత్తి విత్తనాలు పట్టివేత జడ్చర్ల పోలీస్ స్టేషన్లలో జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు,జిల్లాష వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.పోలీస్ శాఖ వ్యవసాయ శాఖ దాడులు నిర్వహించారు.గుంటూరు నుంచి తెచ్చిన320 కే. జీలు బీటీ త్రీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు అడిషనల్ ఎస్పీ రాములు తెలిపారు, గోప్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఇండ్లలో పోలీస్ సిబ్బంది తనిఖీలలో పట్టుబడ్డారు.బిటి త్రీ పత్తి విత్తనాలు విక్రయాలపై వాళ్ళపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో నకిలీ పత్తి విత్తనాలు విషయంలో కేసులు అయిన వారిని కూడా తీసుకెళ్లి మండల అదనపు మెజిస్టేషన్ ముందు హాజరు వరుస్తామని జిల్లా అడిషనల్ ఎస్పి రాములు చెప్పారు.

## గ్యామ తండాలో గుడి ఉత్సవ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ మండల నాయకులు



**తొలి అక్షరం/నరసింహులపేట,మే24:**మండలంలోని పడమటి గూడెం శివారు గ్యమా తాండాలో బోగ్ బండారు సంత్ దేవాలాల్ గుడి నర్సింహులపేట మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు హాజరై దర్శించుకున్నారు.తాండ పెద్దల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు ఆలువాల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రామన్నగూడెం అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ కౌసల్య దేవి పెల్లి గ్రామ అధ్యక్షులు మధుకర్ రెడ్డి పడమటి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పలయ్య నర్సింహులపేట గ్రామ ప్రధాన కార్యదర్శి యాదగిరి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నరసింహుల పేట గ్రామ శాఖ అధ్యక్షులు యాకయ్య కొమ్ములవంచ కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ రమేష్ నాయక్ నరేష్ నాయక్ బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగరాజు కొమురయ్య పాల గుండ్ల యాకయ్య గ్యమా తండ కాంగ్రెస్ నాయకులు,గుడి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ హీరోయిన్ నెక్లెస్ ధర తెలిస్తే మైండ్ బ్లో



గ్లోబల్ స్టార్‌గా పాపులరైంది ప్రియాంక చోప్రా. అమెరికన్ గాయకుడు నిక్ జోనాస్‌ని పెళ్లాడాక అమెరికాలోనే నివాసం ఉంటోంది. ముంబైలో వ్యవహారాల్ని చక్కబెడుతూనే అమెరికాను హాలీవుడ్ ని విడిచిపెట్టడం లేదు. ఇటీవల అంబానీల ఈవెంట్ కోసం ముంబైలో అడుగుపెట్టిన ప్రియాంక చోప్రా, బాలీవుడ్ లో సొంత బ్యానర్ సినిమాలపైనా దృష్టి సారించింది. మరోవైపు ప్రియాంక చోప్రా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా పీసీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ ఫోటోషూట్ లో పీసీ మతి చెడేలా అందాలను ఆరబోసింది. డార్క్ బ్యాక్ గ్రౌండ్ తో ఫోటోషూట్ ఇది. నేపథ్యానికి తగ్గట్టుగానే పూర్తిగా బ్లాక్ షిమ్మరీ ఫ్రాక్ ని ధరించిన పీసీ ఎద అందాలు మతులు చెడగొడుతున్నాయి. ఈ సొగసును మించి అందరి కళ్లు వేరొక వస్తువుపైకి వెళుతున్నాయి. అది ప్రియాంక చోప్రా ధరించిన ఖరీదైన డైమండ్ నెక్లెస్. ఈ వజ్రాల హారం ధర రూ. 358 కోట్లు అని తెలిస్తే ఎవరైనా షాక్ కి గురవ్వకుండా ఉండగలరా? ఇది పాపులర్ బ్రాండ్ కి చెందిన నెక్లెస్ అని తెలిసింది. బల్గారి బ్రాండ్ 140వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఒక ఈవెంట్‌లో ప్రియాంక చోప్రా ఇటీవల అద్భుతంగా కనిపించింది. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఒక విషయం పీసీ ధరించిన అద్భుతమైన నెక్లెస్. ఆ ఆభరణం ధర రూ. 358 కోట్లు. ఈ నెక్లెస్‌లో 140 వజ్రాలు ఉన్నాయి. అంటే బ్రాండ్ ఎన్నో వార్షికోత్సవంలోకి వెళితే అన్ని వజ్రాలతో ఈ నెక్లెస్ ని డిజైన్ చేస్తున్నారని సమాచారం. ఈ నెక్లెస్ బల్గారి అంతర్జాతీయ బ్రాండ్ కి చెందిన అత్యంత విలువైన సర్పెంటి నెక్లెస్‌లలో ఒకటి. ఈ కళాఖండాన్ని సిద్ధం చేయడానికి స్పష్టంగా 2800 గంటలు పట్టింది ప్రియాంక చోప్రా హాలీవుడ్ లోను పాపులరైంది. బాలీవుడ్ , హాలీవుడ్ లో తనకు తెరుచుకునే అనేక తలుపులు ఉన్నాయని చెప్పడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది మహిళలకు ప్రియాంక చోప్రా మనో ధైర్యాన్ని ఇవ్వగలిగింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో పీసీ నటించిన షో సిటాడెల్ గత సంవత్సరం చాలా ఎక్కువగా చర్చనీయాంశమైంది. దాని భారతీయ వెర్షన్ త్వరలో ప్రసారం కానుంది. సమంత, వరుణ్ ధావన్ నటించగా దీనిని రాజ్ అండ్ డీకే తెరకెక్కించారు.

# సామ్ అందాల కిక్కు.. లుక్స్‌తోనే కిల్ చేసేలా..



సమంత గతంలో మాదిరిగా రెగ్యులర్ రొటీన్ సినిమాలు చేయడానికి ఇష్టపడడం లేదు. హాలీవుడ్ లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటించిన వెబ్ సిరీస్ సిటాడెల్ ఇండియన్ వెర్షన్ లో సామ్ ఛాన్స్ అందుకున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్.. షూటింగ్ ఎప్పుడో కంప్లీట్ అయిపోయింది. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఆ మధ్య సమంత.. డబ్బింగ్ చెబుతున్న ఫొటోలు మాత్రమే బయటకొచ్చాయి. స్ట్రీమింగ్ డిటైల్స్ తోపాటు పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ వంటి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ను రివీల్ చేయలేదు మేకర్స్. కానీ ఈ వెబ్ సిరీస్ పై ఆడియన్స్ లో మంచి ఆసక్తి నెలకొంది. ఇంగ్లీష్ సిటాడెల్ మంచి హిట్ అవ్వడంతో.. ఇండియన్ వెర్షన్ పై హైప్ క్రియేట్ అయింది. ఇక సమంత నటిస్తుండడంతో టాలీవుడ్ లవర్స్ కూడా వెయిట్ చేస్తున్నారు. అయితే ఈ సిటాడెల్ ఇండియన్ వెర్షన్ త్వరలోనే ఫేమస్ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఇండియన్ వెర్షన్ కు సిటాడెల్ హనీ బన్నీ అని టైటిల్ ఫిక్స్ చేశారు. హనీ నేమ్ పై సామ్ యాక్షన్ లుక్ తోపాటు బన్నీ పేరుపై వరుణ్ లుక్ ను రివీల్ చేశారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు సామ్ గ్లామర్ డోస్ తో జనాలను ఎట్రాక్ట్ చేస్తూనే ఉంది. రీసెంట్ గా ఆమె ఎద అందాలు హైలెట్ అయ్యేలా డిఫరెంట్ డ్రెస్ లో స్టైల్ ఇచ్చింది. ఇక తన క్రీమ్ కలర్ ప్యాంట్ కూడా హైలెట్ అవుతోంది సామ్ క్యూట్ గా తన లుక్స్ తో ఆకట్టుకుంటుందీ చిన్నది. సమంతను ఇలా చూస్తూ సంబరపడిపోతున్నారు ఆమె ఫ్యాన్స్. సమంత చాలా ఆనందంగా ఉన్నట్లు అనిపిస్తోందని, ఇలా ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నారు. మళ్లీ వరుస చిత్రాలతో అలరించాలని కోరుతున్నారు. ఇక సమంత తెలుగులో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేయాలని ఆలోచిస్తోంది. గతంలో మాదిరిగా ఆమె రోటోన్ సినిమాలు చేయడం లేదు. ఇక ఛాన్స్ దొరికితే మంచి లేడి ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తోంది. ఆమధ్య యశోద బాక్సాఫీస్ వద్ద బాగానే క్లిక్కయ్యింది. ఇక గుణశేఖర్ దర్శకత్వంలో చేసిన శాకుంతలం అంతగా ఆడలేదు.



# నటి ఆరోపణ: క్రూయిజ్ షిప్‌లో వారిని ఆకట్టుకోవాలన్నారు..!

మీటూ ఉద్యమంలో చాలామంది తారలు లైంగిక వేధింపుల గురించి ఓపెనయ్యారు. ఇందులో ప్రముఖ కథానాయికలు కూడా ఉన్నారు. ఏదో ఒక సమయంలో తాము అలాంటి వేధింపులను ఎదుర్కొన్నామని వెల్లడించారు. ఇప్పుడు ప్రముఖ టీవీ నటి లైంగిక వేధింపుల గురించి ఓపెనయ్యారు. అనేక పాపులర్ షోలలో పనిచేసిన అహి విజ్ ఇటీవల భయానకమైన కాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఈమె జై భానుషాలి భార్య. ఓసారి తాను షూటింగ్ కోఆర్డినేటర్‌ను కలవడానికి వెళ్లినప్పుడు తన రేటు కార్డు గురించి చెప్పినట్లు వెల్లడించింది. ఇది అహి విజ్ కెరీర్ తొలినాళ్లలో జరిగింది. తాజా ఇంటర్వ్యూలో మహి విజ్ తన భయానక అనుభవాన్ని గుర్తు చేసుకుంది. మహి ఢిల్లీకి చెందిన యువతి. నటనలో తన వృత్తిని కొనసాగించడానికి 17 సంవత్సరాల వయస్సులో ముంబైకి మారింది. పాపం కెరీర్ ప్రారంభ రోజుల్లో కాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. షూటింగ్ కోఆర్డినేటర్ అని చెప్పుకునే వ్యక్తి నుండి తనకు కాల్ వచ్చిందని మహి విజ్ చెప్పారు. ఆమె అతడిని కలవడానికి అంగీకరించింది. అతడి కారులో తన సోదరితో కలిసి జుహుకి వెళ్ళింది. ఆ వ్యక్తి తన రేట్ కార్డ్ గురించి ..క్రూయిజ్‌లో ఇతరులను ఎలా ఆకట్టుకోవాలి అనే దాని గురించి తెలియజేశాడు. అతడి మాటలు విన్న మహి ఒక్కసారిగా షాక్ అయింది. అక్కడ ఏదో తప్పు జరుగుతోందని గ్రహించింది. వారు వెనుక సీట్లో కూర్చున్నారు. మహి, తన సోదరితో కలిసి వెంటనే అతడి జుట్టు పట్టుకుని గుంజి తప్పించుకోగలిగింది. మహీ విజ్ టీవీ పరిశ్రమలో ప్రముఖ వ్యక్తి. అకేలా, కైసీ లాగి లగన్, లాగీ తుజ్సే లగన్ మొదలైన షోలకు పనిచేశారు. 2011లో జే భానుశాలిని వివాహం చేసుకున్నారు. తారా అనే ఆడ శిశువుకు వీరు తల్లిదండ్రులు. వీరిద్దరూ 2017లో రాజ్‌వీర్ అనే అబ్బాయిని, ఖుషీ అనే అమ్మాయిని కూడా దత్తత తీసుకుని పెంచుకుంటున్నారు.



# జెండాపై.. ముద్దుగుమ్మ అందాల ఫోజ్



వీర మదకరి చిత్రంతో 2007 లో కన్నడ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రాగిణి ద్వివేది. ఈ అమ్మడు ఆ తర్వాత కన్నడం లో చాలా సినిమాలే చేసింది. మధ్య మధ్యలో తమిళ, మలయాళ మరియు తెలుగు భాషల్లో కూడా రాగిణి సినిమాలు చేస్తూ సౌత్ ప్రేక్షకులందరిని కూడా పలకరిస్తూ వస్తుంది. తెలుగు లో రాగిణి ద్వివేది నటించిన చిత్రం 'జెండాపై కపిరాజు'. నాని హీరోగా నటించిన ఆ సినిమా లో రాగిణి అందం కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అయితే ఆ సినిమా కమర్షియల్ గా ఆడక పోవడంతో రాగిణి కి తెలుగు లో పెద్ద ఆఫర్లు రాలేదు. చిన్న చితకా తెలుగు ఆఫర్లు రావడం తో రాగిణి తిరస్కరించినట్లు తెలుస్తోంది. తెలుగు లో మళ్లీ కనిపించని ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా మాత్రం తెలుగు ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ వస్తుంది. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు వార్తల్లో నిలుస్తోంది. తాజాగా వైట్ యూనిక్ ఔట్ ఫిట్ లో రాగిణి ద్వివేది అందాల ప్రదర్శన చేసింది. థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో తో అదరగొట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ ఫోటోలను షేర్ చేస్తూ లైక్ చేస్తున్నారు. తెలుగు ప్రేక్షకులు ఇంతటి అందంను మిస్ అవుతున్నారు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, మన తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఇలాంటి హీరోయిన్స్ ను ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి జెండాపై అన్నట్లుగా ఈ అమ్మడి అందాల షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.